బెంగాలుప్రభుత్వమువకు గవర్నరుజనరలు గారు బోసుగారిని వదలుటకనుమతి నిచ్చిరి.

బోసుగారు చాలచిక్కియున్నారు. ఇప్పటిబరువు ౧౪౬ పౌన్లు. ప్రతిదినమును జ్వరము వచ్చుచున్నది నీలరతన్ సర్కారుగారు, "చికిత్స కొరకు విదేశములకు పోదురా? అని ప్రశ్నింపగా ఏమిచేయుటకును ఇంకనునిశ్చయించుకొలేదని బోసుగారనిరి.

మెడికలుకాలేజి హాస్పిటలువద్దనుండి జీక్ హార్బర్టుగారు బోసుగారినికలిసికొని రోమె యిక్కడనుండి వచ్చుటకు ఫ్రాన్సు, స్విట్జర్లాండు మిత్రుల ఆశీర్వాదములను అందిచ్చిరి.

సుభాసుచంద్రబోసుగారిని ఎట్టిషరతులులేక విడచిరనువార్త ఢిల్లీలోపలువురకు సంతసము కల్గించెను. పండిత నెహ్రూగారికి యీవార్త తెలియగనే బోసుగారికి టెలిగ్రాముద్వారా తమసంతోషము తెల్పుచు వైద్యులనుమతించిన చో వెంటనే ఢిల్లీకిరాగోరిరి.

ఢిల్లీనుండిఆహ్వానము

ఆ.భా. దేశభక్తుల సంఘమువారి ఆహ్వానసంఘాధ్యక్షుడు ఇంద్రగారిట్లు టెలిగ్రాము నిచ్చిరి. "తమకు రాజకీయబంధవిముక్తి కలిగినందుకు సభ్యులు మిక్కిలి సంతోషించుచున్నది. ఎప్పుడురాగలరో తంతిద్వారా తెలుపగోరెదను."

గాంధిగారు దేశాయినుపంపుట

ఢిల్లీ, మార్చి ౧౯:-

మహాదేవదేశాయిగారు నిన్ననే సుభాసచంద్రబోసుగారినిచూడబోయిరి.

కలకత్తా మార్చి ౧౯:-

డా॥ సర్ నీలరతన్‌సర్కారుగారు, డా॥ సునీలచంద్రబోసుగారు, సుభాషచంద్రబోసుగారిని నేడుదయముపరీక్షచేసి సాయంకాలము జ్వరము తగులుచున్నంతకాలము బోసుగారు పూర్తిగవిశ్రాంతి తీసికొనవలెను. గదిదాటిబయటకురాగూడదని వారిఅభిప్రాయము. సామాన్యముగ వారుచేయు దేహపరిశ్రమకూడ అవసరపడునిరి. బోసుగారుతిరిగి మామూలుప్రకారము అన్నివ్యవహారములందు పాల్గొనుటకుచాలకాలముపట్టును. బోసుగారిని చూడవచ్చువారు తమ విరాబ్ధి ప్రకంపక్త్వమునందు ఆరోగ్యము గూర్చి తిరముప్రకటనలు చేయుచుందురు.

వైద్యులసలహాల ననుసరించి బోసుగారు ఢిల్లీకిపోదలచలేదు.

శ్రీయుత సుభాషు చంద్రబోసుగారి విడుదలగూర్చి, బెంగాలుప్రధానమంత్రిగ నియుక్తులైన ఏ.కె. ఫజల్‌హక్‌గారిక్రిందిఅభిప్రాయమును వెల్లడించిరి:-

"నూతన సంస్కరణ విధానముతో స్వాతంత్ర్యశకము ప్రారంభమగునపుడు ఎట్టిషరతులు లేక శ్రీయుత సుభాషు చంద్రబోసుగారి విడుదలయేనిదర్శనము. శ్రీయుత బోసుగారు శాసనసభలో ప్రవేశింపవచ్చును. అప్పుడు ప్రతిపాలపక్షమును సమర్థుడు నడిపించుచుండును. దేశభక్తుడగు శ్రీయుత బోసుగారు రాజకీయరంగమున అనవసరమైన పనులను చేయరనియే నేను భావించుచున్నాను."

శాంతినికేతనము; మార్చి ౧౮:-

సుభాష చంద్రబోసు విడిచిపెట్టబడినారని తెలియగానే రవీంద్రనాథటాగూరును అసోసియేటెడు ప్రెస్ విలేఖరి కలిసికొనగా అపరిమితానందమును వెల్లడించి ప్రభుత్వము వారివిషయములో తెలివితోను, దయతోను ప్రవర్తించిరనిచెప్పెను.

ప్రభుత్వభవనములోవిందుకు అసెంబ్లీకాంగ్రెసు నాయకుడు రాజాలననుట

లాహోరు; మార్చి ౧౭:-

పంజాబు అసెంబ్లీకాంగ్రెసు సభ్యులవర్గమునకు నాయకులగు డాక్టరు గోపీచంద్ భార్గవగారికి ౨౪వ మార్చి తేదిన ప్రభుత్వభవనములో జరుగువిందుకు రావలసినదను ఆహ్వానము వచ్చెను. దానికి గోపీచంద్‌గారు కాంగ్రెసుసభ్యులెవ్వరును ప్రభుత్వసంబంధమైన విందులలో పాల్గొనరుగావున రాజాలనని బదులువ్రాసిరి. ఈవిధముగనే ఆహ్వానములందుకొనిన యితర అసెంబ్లీసభ్యులుకూడ యిట్టే సమాధానమువ్రాసెదరని తెలియుచున్నది.

బ్రిటిషుసుంకపు అధికారిని పుదుచ్చేరిలో అరెస్టుచేసి పోలీసు ఠాణాకు చేర్చుట

న్యూఢిల్లీ: మార్చి౧౮.

పుదుచ్చేరిలో ప్రివెంటివ్ స్టాఫు [నివారణోద్యోగుల] అధికారిఅగు స్పెషల్ కస్టమ్సు ఆఫీసరు గ్రీన్ ఫీల్డును పోలీసువారుఅరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకొనిపోయిరి.

గ్రీన్‌ఫీల్డుగారును తనశాఖ ఉద్యోగులును ఉండుటవలన తమఆటలు సాగకుండ ఉన్నపని దొంగతనముగ సరకులను వ్యాపారము చేయు వారు ఈదురూహను పన్ని ఉందురని అనుకొనుచున్నారు.

గోధుమ, ప్రత్తి, చక్కెర వ్యాపారమునందభివృద్ధి

సింధు వాణిజ్యమండలి అధ్యక్షుని ఉపన్యాసము

కరాచీ మార్చి౧౭.

కరాచీ వాణిజ్యమండలి (ఛేంబరుఆఫు కామర్సు)అధ్యక్షుడు జి. హెచ్. రాషేన్‌గారు వార్షిక సమావేశములో ఉపన్యసించుచు, "౧౯౩౬ సంవత్సరములో జరిగిన గొప్పపనులలో ఒకటి సింధుప్రజలకు ప్రత్యేకరాష్ట్రము వచ్చుట. దీనివలన సింధువ్యాపారమునకు మంచి అభివృద్ధికలిగెను." అనిరి.

"ఇదివరలో నిరూపించుచు గోధుమలవ్యాపారము పూర్వపు ఉచ్చదశకు రాకపోయినను, ౧౯౩౬లో ౧౯౩-౭౦౬ టన్నులగోధుమలు ఎగుమతియగుటయే శ్లాఘనీయము. దీనికి గోధుమఎగుమతులకు రైల్వేవారుచేసిన తగ్గింపులు కొంతకారణము. ఇదివరకు ఏడెనుకుపడమటఉన్న రేవుపట్టణములకేయీతగ్గింపుఉండెను-ఇప్పుడు సింగపూరుతూర్పునందుచోట్లకుకూడ ఈతగ్గింపు వచ్చినది.

౧౯౩౬లో ప్రత్తి౧౮౦౪౬౩౪ బేళ్లు ఎగుమతియయ్యెను ౧౯౩౫లో ౧౫౯౮౭౪౪ బేళ్లే ఎగుమతియయ్యెను. ఈవ్యాపారముచే ౧౫కోట్ల౧౪లక్షలసొమ్మువచ్చెను. ౧౯౩౬-౩౭ లో వ్యాపారము ఇంకను ఎక్కువ అభివృద్ధిచెందును.

పంచదారదిగుమతులు౧౯౩౬లో౧౨-౦౪౨ టన్నులుమాత్రమే.౧౯౩౦-౩౧లో౨౨౨,౦౦౦ టన్నులపంచదార హాంగ్కాంగు జావాలనుండి ఇండియాకువచ్చెను. దిగుమతిచేయుటవలనయిట్లుదిగుమతులు తగ్గినవి. తిరిగిమరిమూడుఅణాలుపన్ను హెచ్చుచేసిరి.

విదేశముల పంచదార ఇండియాదానికంటె మూడవవంతు ధరకుగిట్టును. అందు చేతనాటుమీదపన్ను వేయుటచే స్వదేశీ పంచదార పరిశ్రమ త్వరలోఅభివృద్ధిచెందును. రైల్వేలకును వ్యాపారసులకును ఇదివరలో అంత పరస్పరసహకారములేకపోయినను ఇటీవల రైల్వేవారు కొంచెము సాయము చేయుచున్నారు."

రాషేన్‌గారు రాబోవు ప్రభుత్వవిధానములోని మార్పులనుగూర్చిచెప్పుచు, ప్రతివాడును తనవిధికృత్యములగుర్తించి హృదయపూర్వకముగా దేశసేవచేయపూనుకొన్నచో భవిష్యత్తులో భారతదేశమునకు మంచి అభివృద్ధి సూచనలు కన్పట్టుచున్నవి.

దేశహితమునకువ్యతిరేకవిధ్వంసనపూను రాజకీయకార్యక్రమ మేదియున్నను ధైర్యముతో ఎదుర్కొని లౌకికపరిజ్ఞానము ప్రజలలో నశించకుండుగాకయని హెచ్చరించి ఆయన ఉపన్యాసము పూర్తిచేసెను:

పశ్చిమోత్తరప్రాంతముల రాష్ట్రములో వివిధ పక్షముల బలాబలములు

పెషావరు, ౧౭.

పశ్చిమోత్తరపు సరిహద్దురాష్ట్రపు అసెంబ్లీలో వివిధపక్షములబలము ఇట్లున్నదని తెలియుచున్నది.

సర్ అబ్దుల్‌ఖయూం యునైటెడ్ ముస్లిం నేషనలిస్టుపార్టీ [ప్రజాసామ్యపక్ష వలుగురుసభ్యులతోసహా]	౨౦
కాంగ్రెసు	౧౯
హిందు-సిక్ జాతీయపక్షం	౭
ముస్లిం ఇండిపెండెంటు	౧
ఏపార్టీకిచెందని ముస్లిం	౧
	౫౦

ఇద్దరు ముస్లిం ఇండిపెండెంట్లును సర్ అబ్దుల్ ఖయూంపక్షమున బలపరచుటకు అంగీకరించినారని తెలియుచున్నది.

౧౯౩౫వ సంవత్సరపు ఫ్యాక్టరీ నివేదిక

న్యూఢిల్లీ: మార్చి౧౯.

ఇండియా ప్రభుత్వమువారు ప్రచురించిన ౧౯౩౫సంవత్సరమునందే అమలులోనికి వచ్చిన ఫ్యాక్టరీచట్టమువలన జరిగిన మేలుస్పష్టపడుచున్నది.


ఫ్యాక్టరీలో పనిచేయుకాలపరిమితి వారమునకు ౬౦గంటలనుండి ౫౪గంటలకు యీచట్టమువలన తగ్గింపబడినది.

అంతేగాక ౧౨మొదలు౧౫సంవత్సరముల బాలురు రోజునకు౫గంటలుమాత్రమే పనిచేయవలయునని యీచట్టము నిర్ధించినది.

ఫ్యాక్టరీలో తయారైనవస్తువులవ్యాపారము బాగుగాసాగుటవలన; ఎక్కువ మందికి ఉద్యోగములుకూడ దొరకినవి.

ఫ్యాక్టరీలలో పనిచేయు స్త్రీలసంఖ్య కొంచెము పెరిగినది-కాని, బాలురసంఖ్య చాలతగ్గనది.

ఫ్యాక్టరీలలో జరుగు అపాయములుమాత్రము మునుపటి సంవత్సరములకంటె కొంచెము ఎక్కువైనవి.



హల్లర్లు, షెల్లర్లు, పిండిమరలు, బిజ్లీమోటార్లు, సీళ్లపంపులు, పుల్లీలు, షాఫ్టింగులు మొదలగు మిషనరీసామానులు సరసమైన ధరలో మావద్ద చిక్కును.

ది. దక్కన్ మిల్ స్టోర్సు
౬౦ ఎ. జేమ్సుస్ట్రీటు
సికిందాబాదు



స్వతంత్ర జీవనము

పైఉద్దేశమును నెరవేర్చుకొనుటకు అచరణయందుంచుటకును మావలన నిజమైన ఆలోచన సహాయమును పొందుడు.

మైసూరు ఇన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్

(హెడ్డాఫీసు-బెంగుళూరు)

మావద్ద జీవితావసరముల విషయములో సాసేలుచాలా సులభపద్ధతులపైన విక్రయింపబడును దీనిలోనే మానేర్పరితనము మావిజయముయొక్క రహస్యము ఇమిడియున్నది.

జిల్లాలలో అధికజీతములమీదగాని లేక కమీషనుమీదగాని అర్హులైనజెంట్లు కావలసియున్నారు. వివరములకు:—

మిస్టరు వి-జి-జనార్దన్ రావు
మ. ఘ. వ, నైజాంరాష్ట్రవ్యవహారకుడు
ముసాహిబ్ మంజిల్ అబిడ్‌రోడ్డు హైద్రాబాదు

కే. వెంటయ్య
చీఫ్ ఏజంటు

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో:— చందానంబరు తమకుపంపుపత్రికపైన ఉండును.

ఇండియా సరిహద్దుజాతుల అల్లరులు

క్రొత్తఢిల్లీ: మార్చి౧౭:—

దక్షిణవజీరుస్తానమున శాంతము గానున్నది ఉత్తరవజీరుస్తానమున ఇపిఫకీరువలన కష్టము కలుగుచున్నట్లు తెలియుచున్నది—ఫకీరు శైసోర, లోయాయుద్ధమును టోచిశైల్ లోనిలల్ సల్ కోట తీసుకొనుటకు పోలు. సరిహద్దు జాతులనుండి సహాయమును అపేక్షించుటకు ఫకీరు ప్రయత్నించుచుండెను. కాని ఇతవరకు ఇతని ప్రయత్నములు ఫలించుచున్నట్లు కన్పించుటలేదు— ౧౬ తేదిని తెలిసిన సమాచారమునుబట్టి కొండజాతులవారికను ఫకీరును చూడవచ్చుచుండిరని తెలియుచున్నది— రాజ్మాలో పోలీసుస్టేషనుపై దాడివెడలుటకు కొండజాతులవారు ప్రయత్నించిరి— కాని వీరిఆటలను అధికారులు సాగనీయలేదు— మనూసుతెగవారు ఖసాదారుల తెగవారిసహాయముతో ఆందోళన చేయుటకు ప్రయత్నించుచున్నారు— మాలిక్ ఆజామి తెగవారు ఈమధ్య ఆందోళనచేసిరి— కాని వీరు ప్రభుత్వమువారికి లోబడిరి—

—

పాలెస్టైనులో మరల అశాంతి

—

లండను: మార్చి౧౭:—

నేటిదినము కామన్సు సభలో ప్రశ్నోత్తర సమయమున కొలనీలమంత్రి అరమ్స్బీగోరుగారీక్రింది ప్రకటన గావించిరి:—

పాలెస్టైనులో వ్యాపించియున్న అశాంతి, జరుగుచున్న అల్లరులు ప్రభుత్వమువారికి విచారము కలుగచేయుచున్నవి. పాలెస్టైనులో అరబునాయకులుకూడ ఈ దౌర్జన్యములను ఖండించుచున్నారు. ఒకసంవత్సరము అశాంతి ప్రబలిన దేశమున ఒక్కమారుగ సౌమ్యపరిస్థితులేర్పడుట కష్టము. నేను ఈవిషయమై పాలెస్టైను హైకమిషనరుగారితో స్వయముగ సంభాషణలు జరిపితిని వారు శుక్రవారము జెరూసలెం చేరెదరు అచ్చటి అధికారులతో సంప్రదించి అల్లరులు జరుగకుండుటకై తగుచర్య తీసికొనెదరు. పాలెస్టైనులో అల్లరులు అధికమగుటచే సైనిక శాసనమును అమలువందుంచుట ఆవశ్యకమనియు ఇద్దిపుడు గారు సూచించిరి.

అరమ్స్బీగోరుగారు ఇట్టిపరిస్థితులయందు సైనికశాసనమువల్ల లాభము కలుగదనియు, ఎంతయో అవసరమేర్పడినగాని సైనిక శాసనమును ప్రయోగింప ప్రభుత్వమువారికి ఉద్దేశ్యము లేదనియు, ప్రజలలో అధికసంఖ్యాకులు ఈ అల్లరులను ఖండించుచున్నారనియు చెప్పిరి.

బాంబుల ప్రయోగము

మార్చి ౧౭ నేటి రాత్రి ౯గంటలకు జెరూసలెం నగరమున బాంబులువేయబడెను. ౧౦ మందికి గాయములు కాగా ఒక పోలీసు జవానుకు గాయములు తగిలెను. ఈసందర్భమున పోలీసువారొక అరబును అరెస్టుచేసిరి.

—

జాతిసమితికి అబిసీనియా చక్రవర్తి పంపిన విన్నపము

లండను: మార్చి౧౭:—

అబిసీనియాలో ఇటలీ అధికారులు జరిపిన దురంతములను పరిశీలించుటకై జాతిసమితివారొక విచారణసంఘమును నియమింపవలయునని కోరుచు అబిసీనియా చక్రవర్తి సమితిసంఘపు కార్యదర్శికి ఒకవిన్నపమంపిరి యుద్ధరంగము పైకిలుగ పట్టుకొనబడిన రాస్ డీస్టా ముస్సుగుగారిని చంపుట, జనరల్ గ్రాజియాని గారిపై బాంబులువేసినప్పుడు మూడు దినములు ఇటలీసైనికులు ఆడిస్‌అబాబాయందు వేలకొలది అబిసీనియనుల చంపుట ఈవిషయమై విచారణ సల్పుట అవసరమని చక్రవర్తిగారు తమవిన్నపమునసూచించిరి. ఇంకను ఈచక్రవర్తికి జాతిసమితియందు విశ్వాసమున్నట్లే ఉన్నది.

స్టాండర్డు ఆయిలు కంపెనీవారి దొంగతనము

లైసెన్సు రద్దుఅగుట

—

న్యూయార్కు మార్చి౧౭,

అమెరికాలో బొలివియారాజ్యమున కిరసనాయిలు బావులనుండి కిరసనాయిలుతీసి వ్యాపారముజరుపుటకు బొలివియా ప్రభుత్వమువారు న్యూ—యార్కు—స్టాండర్డ్సు ఆయిలుకంపెనీవారికి లైసెన్సు ఇచ్చియుండిరి— కానిఈకంపెనీవారు బొలివియానుండి అర్జెంటైను రాష్ట్రియమునకు భూగర్భమునుండి గొట్టములనుంచి, ఆగొట్టముల ద్వారా దొంగతనముగ కిరసనాయిలును బొలివియానుండి అర్జెంటైనుకు పంపుచు బొలివియాప్రభుత్వమునకు చెల్లింపవలసిన పన్నులను ఎగవేయుచుండుటచే ప్రభుత్వమువారు లైసెన్సును రద్దుచేసి కంపెనీఆస్తినంతయు స్వాధీనపరచుకొనునట్లు ఉత్తరువులను గావించిరి.

—

ఫ్రాన్సులో ఫాసిస్టులకు సోషలిస్టులకు కొట్లాట

—

పారిస్ మార్చి౧౭.

పారిసు సమీపమునయున్న క్లిచిలో ఒకసినిమాహాలునందు ఫాసిస్టుపక్షమువారు సభ జరుపుచుండిరి—అసమయమున కమ్యూనిస్టులును సోషలిస్టుపక్షమువారు సినిమాహాలు గుంపులుగచేరి వారిపై దాడి ప్రారంభించిరి— అందుపై సినిమాలోనున్న ఫాసిస్టుపక్షమువారికిని వెలుపలనున్న సోషలిస్టులకును కొట్లాట ప్రారంభమయ్యెను—పిస్తోలుకూడ ఉపయోగింపబడెను. పోలీసువారువచ్చి సౌమ్యముగ శాంతిని స్థాపింప ప్రయత్నించిరి. గాని లాభము లేకపోయెను. ప్రజలలో నలుగురు, పోలీసువారలవు రును మరణించిరి ౨౦౦ మందికి గాయములు తగిలినవి. పోలీసువారు తుపాకులను పేల్చి గుంపును చెదరగొట్టి శాంతిస్థాపించిరి.

—

తిరువాన్కూరులో ... బౌద్ధ నిర్ణయము

—

త్రివేండ్రము, మార్చి౧౭:—

తిరువాన్కూరు ... సత్వపరిపాలనమునకు చెందిన చట్టము ... చేయుటకై సిలెక్షన్ ఆఫీసరును నియమించునను ప్రభుత్వమువారు కొంతకాలమునుండి ఆలోచించుచుండిరి. ఇందుమూలమున ... ఋణబాధ తగ్గిపోవును. ఈస్థానమునకు ... నేర్పడిన సము అత్యవసరము. అప్పటివరకు గానిని, అప్పు తీర్చువానినిగూడ సమూలముగ చుటకు తగినంత తనేర్పు ఈఉద్యోగికి ఉండవలెను. తగినవారికొఱకు ప్రభుత్వమువారు చూచుచుండిరి. ఈస్థానమునకు జి. ఏ పెరా గారిని (అడిషనల్ సెషన్ జడ్జి) నియమించిరనియు, వీరు వెంటనే పనిపుచ్చుకొందురనియు తెలియుచున్నది.

బ్రిటిషుచక్రవర్తి పట్టాభిషేకమునకు ఏర్పాట్లు

బ్రిటిషు ... పట్టాభిషేకకాలమున ఎలి జబెత్తురాణి ... ప్రత్యేకముగా కిరీట మొకటి తయారు చేయబడుచున్నది- ఈకిరీటము వి క్టోరియా మహారాణిగారు కొంతవరకు వాడియుండిరి- కోహినూరు వజ్రముమరియు ఈస్టిండియాకంపెనివారు విక్టోరియా మహారాణికి ౧౮౫౧ సంవత్సరమున సమర్పించిన యింకొక ప్రసిద్ధవజ్రమును యీకిరీటమునందు పొదిగెదరు-

కామన్సుసభయందు పట్టాభిషేకమునుగురించి చెప్పుచు, కౌన్సిలులార్డు ప్రెసిడెంటుఅగు రామ్సేమాక్డనాల్డు పట్టాభిషేకపు ఊరేగింపునందు, స్వసంరక్షణసైన్యమునకుచెందిన ౩౨౫౦౦ మంది సైనికులు పాల్గొందురని తెల్పెను-

నావికాదళము, నావికాప్రత్యేకదళము, వైమానికదళములు వైమానికసహాయదళము, భారతీయ సైనికదళములనుండియు, ఇంకను తక్కినడొమినియనుల సైనికదళములనుండియును కొన్ని చిన్నదళములు యీఊరేగింపునందు పాల్గొందురు- ఇంకను రిజర్వుదళముగాను, అత్యవసరకార్యములను నిర్వహించుటకును ౬౫౦౦ మందియుందురు-

పట్టాభిషేకోత్సవమునందు పాల్గొను సైనికదళములన్నియు మే ౧౦వ తేదీనుండి ౧౬వతేదీవరకు లండనునగరమున బసచేసియుందురు సాధారణదళములు, వైమానికదళములవారు కెన్సింగ్టను గార్డెన్సువద్దను, నావికాదళము డొమినియనుదళములవారు ఒలింపియారింక్ జెంటుపార్కు- విక్టోరియా హాల్సువద్దను, భారతీయ, బర్మియదళములవారు హాంప్టనుకోర్టువద్దను కలోనియల్ దళములవారు లండన్ బారక్సువద్దను బసచేసియుందురు- ఊరేగింపు వెస్టుమినిస్టరువద్దనుండి ౩౫౦౦ గజముల పొడవుండును-

---

తనకుటుంబఖర్చులకై బ్రిటిషుచక్రవర్తి శాసనసభనుకోరుట

లండను మార్చి ౧౮ -

జార్జిసార్వభౌముడు తనకుటుంబపు ఖర్చులకై ప్రభుత్వము ఈక్రిందివిధముగ ఏర్పాటుచేయవలెనని పార్లమెంటు కామన్సుసభ్యులకు సందేశమంపెను -

పార్లమెంటు సభాధ్యక్షుడు, అంపినసందేశమునుచదివి వినిపించెను- రాణికి, ఆమెసవతిల్లకు అగుఖర్చులకై కొంతధనము ఇవ్వవలెనట- ఎలిజబెత్ రాకుమారిక, గ్లాస్టర్ ప్రభువులకు ప్రత్యేకసదుపాయములు చేయవలెను- కార్నువాల్ ఎస్టేటు తనస్వాధీనములో నుండువరకు సార్వభౌముడు దానిపైవచ్చు ఆదాయమును ఎలిజబెత్ రాకుమారికకు ఖర్చులకై వినియోగించుతునని తెలిపినాడు- కార్నువాల్ కువారసుడు జన్మించినపుడు క్రొత్తఏర్పాటు చేయవలెననికూడ ఆయన తెలిపినాడు-

---

కావలెను

హరిజనపాఠశాల చదువుట కుపాధ్యాయుడు

సూర్యాపేటయందలి హరిజనపాఠశాలకు ఉపాధ్యాయుడు కావలసియున్నది - వచ్చినవారు నెల ఒక్కింటికి వేతనము ౧౫ నుండి ౨౫ రూపాయలవరకు మాసమునకు నిర్ణయింపబడును దరఖాస్తులు క్రింద సంతకము చేసినవారికి బంపుకొనవలయును

రావి నారాయణరెడ్డి
హరిజనవిద్యార్థి వసతిగృహము,
హైదరాబాదు-దక్కను

ఆయుర్వేద ఆశ్రమ ఫార్మసి, లిమిటెడ్

అ హ మ దు న గ రు

సలహావైద్యులు — వైద్య పండిత గంగాధర శాస్త్రి గోరె-

రక్తదోషాంతకము

[రిజిష్టర్డు]

సీసా ౧కి ౧రూపా యొకటిన్నర మహసూలు ఖర్చుగాక

ఔషధము రక్తమును శుద్ధిచేయుటకు బాధకారి ప్రవృత్తులు మంచిగాఅగును మూత్రము నిరాటంకముగా వెడలును జీర్ణశక్తి కలిగించును శరీరము స్వచ్ఛముగ ఆరోగ్యముగ నుంచును ఈఔషధము బాలురు, యువకులు వృద్ధులెల్లరును ఉపయోగించిన లాభముచేకూరును గోకుడు గజకర్ణి వేడి, ఉపదంశము నెత్తురు చెడిపోవుట సెగ మొదలగు అన్నివిధములైన అంటురోగములకు అమృతమువంటిది మీరు ఒక సీసానువాడిన మీకేవిశదము కాగలదు

ఆయుర్వేదపు అన్నివిధములైన తృప్తికరమైనఔషధములు దొరుకును

నిజాంరాష్ట్రమునకు ప్రతిచోట ఏజంట్లుకావలెను

౧వ శాఖ	౩వ శాఖ
ఆయుర్వేద ఔషధాలయం	భూసాయి గేటురోడు
కోత్వాలిబావిడి పూనా నం ౨	అమరావతి (బీరారు)
౨వ శాఖ	౪వశాఖ
౧వ కాంబెవాడి గోపా	సుల్తానుబజారు, బస్ స్టాండు
గిర్గాం బొంబాయి నం ౪	హైదరాబాదు - దక్కను



ఆరోగ్యానికి రాజమార్గము

ఏదిక్కైనను రాజమార్గమును అనుసరించడము ఉత్తమము అదువల్ల సౌఖ్యము, ఆనందము ఉండగలవు

రక్తాభివృద్ధికి
నరములబలమునకు
వీర్యవృద్ధికి
కండరములు గట్టిపడుటకు
కాంతికి
జవసత్వమునకు
నవయౌవనమునకు

రాజమార్గము

జీవామృతము

ఆయుర్వేదాశ్రమము
15గోవిందప్ప నాయక వీధి,
జి టి మద్రాసు

దొరకుచోట్లు

కె.గ. డి కో,
హైదరాబాదు-దక్కను

రామకృష్ణాస్టోర్సు,
సికిందరాబాదు-దక్కను

సెంట్రల్ టాకీసు

నేటి రాత్రి నేటిరాత్రి

ప్రభాత్ ఫిలింకంపెనిలో తయారుచేయబడిన

చంద్రసేన లేక మైరావణ

హాస్యరసము ఆనందము

నటీనటులు

నళిని, దర్శన్, శాంతారామ్,
... బాపూరావు, ఒమాని

... చిత్రము

ఋక్మావాల

రాయల్ టాకీస్

నేటిరాత్రి

హైదరాబాదులో చాలాకీర్తిగడించినది అందరును పసందుచేయునది

బన్సిరిబాలా

నటీనటులు,

శంకర్ వరజే, అలీ, గోహరుకర్నాటకి, కమలాబీబి, సుందరి

కృష్ణాటాకీసు

నేటిరాత్రి

రోమర్ అరమోవ్యావారి

ఢిల్లీఎక్స్‌ప్రెస్

సర్దారు అక్తరు, జలాలా మొదలగు వారు

రీగల్ టాకీస్

20-3-37 శనివారమునుండి

తిలస్మిదునియా

నటీనటులు

జలీలిట్రి, ప్రండారూ

వగైరా

వెస్టెండుటాకీస్

ఖానాబదోష లడ్కీ

ఇష్టా గోష్ఠి

—అంగీరసుడు

ఆంతర్విశ్వవిద్యాలయసంఘము [Inter-University Board] నకు ఆంధ్రవిశ్వకళాపరిషదుపాధ్యక్షులు కట్టమంచిరామలింగారెడ్డిగారు అగ్రాసనాధిపతిగా నెన్నుకోబడిరి మంచిది ఆంధ్రుడు అఖిలభారతసంస్థకు నాయకత్వమువహించుట మాకెంతయును సంతోషప్రదముకదా! రెడ్డిగారు భారతవర్ష మేధావంతులలో గణింపదగినవారు కాని వీరికినిలకడతక్కువ కొన్ని ఎన్నికలలో నే ప్రతిపాటచేసిరిగ వచ్చియుండినగో ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు స్వస్తి చెప్పి, మద్రాసుప్రభుత్వమంత్రిత్వము గ్రైకొన్ని యుండుదురు కాని ఇంకొవిశ్వవిద్యాలయమునకుపకారము చేసేఅవకాశము రెడ్డిగారికేర్పడినందులకు ఆనందించెదను

రెడ్డిగారికి బందరులోపౌరులు సన్మానపత్రమువిచ్చియుండిరి అందువిడిపోయిన రాయలసీమ ఒప్పాలనుతిరిగి ఆంధ్రవిశ్వవిద్యాలయాధారణలోనికి తీసికొనివచ్చుబాధ్యతను మరువవలదని జ్ఞాపకము చేసిరి రెడ్డిగారు సమాధానమిచ్చుచూ ఆంధ్రభూమియంతయు ఒకటిగానుండు యత్నములో తమకు సంపూర్ణవిశ్వాసమున్నదని స్పష్టపరచిరి యీ సం॥ ఫాల్గుణ బ ౩ంలో జరిగిన చిత్తూరులో రెడ్డిగారింటివద్ద ఆంధ్రమహాసభాకార్యదర్శి సుసర్ల శ్రీరామమూర్తిపంతులుగారితో మాట్లాడుచూ "నేనువిశ్వకళాపరిషదుపాధ్యక్షునియగునో రాయలసీమ జిల్లాలపరిషత్తులో కలవుప్రయత్నము నాప్రధానవిధిగా భావించెదనని కట్టమంచిగారుచెప్పిరి రాధాకృష్ణయ్యగారికన్న రెడ్డిగారి ఆంధ్రాభిమానముగణనియమైనదని నాఅభిప్రాయము

* * * *

కాకినాడ వాస్తవ్యులైన బుర్రావెంకటప్పయ్యపంతులు ఎం ఏ ఐ సి ఎస్ గారు బొంబాయిరాజధానిలోని కొల్హాపురజిల్లా అసిస్టెంటుకలెక్టరుగానున్నారు వీరిని ఢిల్లీలో ఇండియా ప్రభుత్వపు డెప్యూటీ సెక్రటరీ ఉద్యోగములోనికి తీసికొనుటకై సిఫార్సుచేసిరనియు త్వరలోఆపదవిని పొందెదరనియు తెలియుచున్నది కెరిగియింకొక ఆంధ్రప్రముఖునికి ఉన్నతోద్యోగము లభించుచున్నది

* * *

బంగాళమును ఆతవాదం ప్రేమను కొంతిమి విజములో అగ్రాయన్నకాయను ప్రశ్నయుదయించును ఉన్నదో అరాష్ట్రములో కాంగ్రెసుపార్టీ అధికసంఖ్యాకులతో ఏలరాలేదు! ఫజ్లుల్ హక్కుగారి "ప్రజాపార్టీ" ఎందుకు ఒలిస్తమ్మగావచ్చెను? సంపూర్ణస్వాతంత్ర్య సంపాదనమే భారతదేశ మ్యధ్యేయమని ప్రకట్యాద కొట్టి ఎన్నికలువదిపించిన హక్కుగారికప్పుడు గొప్పగావచ్చినతిరువుతే మాట్లాడుచు ముసల్మానులకు హానికరమైన ఎట్టిప్రతిపాదనలను అంగీకరింపజాలననెను. కాకినాడ కాంగ్రెసులోకూడ యిట్లాటినిదర్శనము కటపించెను కాకినాడపురపాలక సంఘమువారు అయేటికాంగ్రెసుప్రెసిడెంటు మౌలానా మహమ్మదాలీగారికిని, దేశబంధుచిత్తరంజనదాసుగారికిని సన్మానపత్రములర్పించిరి కాంగ్రెసుఅధ్యక్షుడైన మహమ్మదాలీగారు సమాధానమునిచ్చుచు ఎగిరెటుతిలచినను, సరియే తినగానప్రకారము తానుప్రతివిషయములోను ఏది మహమ్మదీయుడవనియు తర్వాత భారతీయుడననియు ననెను తర్వాత దేశబంధువు పురపాలకసంఘమునకు, మౌలానాగారికిని ప్రత్యుత్తరమిచ్చెను దాసువివరించుచు హిందూదేశము లోపుట్టి పెరిగి నాగరికుడను గాచున్నప్పుడు ఎవనికైనసరియే అట్టితాని ప్రత్యాశయము తెంతవునైతనూసరియే దేశభక్తుము పేరిట, దేశాభిమానముపేరిట ఇట్టివాదువిధిగా ఏ పదమును వ భారతీయుడైనవని గర్వించితీరవలెను అట్టిగర్వములేనివానికి దేశాభిమానము పూజ్యమనివి

భారతంగా చెప్పవచ్చునని రోషముతో తన అచంచలదేశభక్తిని ప్రకటించెను బంగాళము యొక్క తత్వ మెట్టుకనుండు చున్నదనగా అచటిహిందువులలో అత్యధికసంఖ్యాకులు అతివాదదేశభక్తులు ముసల్మానులలో విశేషసంఖ్యాకులు స్వమతాభిమానులు మౌలానా అబుల్ కలామ్ ఆజాదువంటి ప్రముఖకాంగ్రెసు నాయకులు అనేకులు ముసల్మానులలో లేరని నేనను పశ్చిమోత్తరరాష్ట్రములో డాక్టరుఖాన్ సాహేబు అబ్దుల్ గఫూరుఖానుసోదరులు నవనీతహృదయులు

* * * *

౧౯౦౭ లోని వందేమాతరోద్యమమునుండి యింతవరకు బెంగాలుహిందువులలో ఎంతెంతమహాత్యాగములు చేసినవారున్నారోగదా! వారిలో కొందరిరాజకీయపద్ధతులతో మనమేకీభవించక పోయినను వారి అచంచల దేశభక్తిని కొనియాడితీరవలెను ఎందరో ఉరిసంఘములకేగిరి ఎందరో విచారణలేకుండా కారాగారములలో మగ్గుచున్నారు నిజము మాట్లాడుకోవలెనన్న మనఆంధ్రులకన్న గొప్ప త్యాగము బెంగాలీయులు చేయగలిగిరి వంగీయుల ప్రత్యేకత వారి రాష్ట్రీయాభిమానము వారి వంగభూమియంతయు ఒకేరాష్ట్రములో యుండితీరవలెనను పట్టుదల కలిగి సాధించగలిగిరి

* * * *

మదరాసు శాసనసభా కార్యనిర్వాహకుల ఎన్నిక జరిగినది అమలాన్నస్లేని రాజగోపాలాచార్యులుగారు ప్రధాననాయకులుగా నెన్నుకోబడిరి ఈఎన్నిక ఏకగ్రీవముగ జరిగినది తాత్కాలికముగా అసభకు ప్రకాశంపంతులు గారధ్యక్షులుగా కూర్చొనిరి ఉపనాయకులుగ టంగుటూరిప్రకాశం, ఎ వేదరత్నపిళ్ళె కె రాముని మేనను గార్లను, కార్యదర్శులుగను, కొండా వేంకటప్పయ్య డాక్టరు యీ రామారావు [కర్నాటకుడు] ఎ, రామనాథన్ గార్లు ఎన్నుకోబడిరి విప్పులుగా—ఎ కాశేశ్వరరావు [ప్రధానుడు] తెన్నేటి విశ్వనాథం, మాగంటి బాపినీడు, బెజవాడ గోపాలరెడ్డి కె కోటరెడ్డి రుక్మిణిలక్ష్మి ఎం భక్తవత్సలనాయుడు, ఎన్ ఎస్ వరదాచారి, సి పి సుబ్బయ్య ఎం రాఘవమేనన్ కె అర్ కారంత ఆర్ ఎస్ వెంకటరామయ్యరుగార్లు కోశాధిపతి నిడుముక్కల సుబ్బారావు గారు కార్యవాదులైన ఆరవవారు అవితానందభరితులైరి ఆంధ్ర విశ్వవిద్యాలయపుబిల్లు శాసనమగుచున్నతరి ఓట్లు తీసుకొనుచుండగా "చలదు, చలదు" అని కేకలిడుచు వ్యాలశేకించిన డాక్టరు సుబ్బరాయను, సత్యమూర్తిగార్లు ప్రకాశంగారి (ఆంధ్రులయొక్క) ఏకగ్రీవమైన తోడ్పాటువలన (నాయకుని ఎన్నికలో) పంతులుగారికి స్తోత్రపాఠములు గావించిరి రాజగోపాలాచారిగారిని బలవంతముచేసి ఎన్నికలలో దింపనిరి [ప్రకాశంగారు ప్రధానమంత్రియగుదురేమోయని?] డాక్టరు సుబ్బరాయనుగారట సత్యమూర్తిగారుమాట్లాడుచూ తాము రెండుసెలలక్రితం ఆచారిగారితో మాట్లాడుచు రాజాజీ అఖిలభారత కాంగ్రెసుఅధ్యక్షులు ఆయితీరవలెనని ఒత్తిచెప్పిరట చూచితిరా! తమిళులు ఒకరికొకరు అందిపుచ్చుకొన్నట్లుపొగడుకొనుచు కార్యసాధకులై ఎత్తులువేయుచుందురు ఆంధ్రులో? ———?

ఆచారిగారు మరొకచోట మాట్లాడుచు "ఇప్పుడు ఎన్నకోబడిన కార్యనిర్వాహకులను రాబోయే మంత్రివర్గ నిమామకము నకును ఎట్టిసంబంధము లేదని నానుండియు ప్రకాశంగారినుండియు వాగ్దానము తీసుకొనుచునిరి గయాకాంగ్రెసులో చిత్తరంజనదాసుతో శాసనసభా ప్రవేశమువల్లకాదని పట్టుపట్టి గెలిచిన రాజగోపాలాచారి రెండుసార్లు నాంగీకరించుచున్నానని ప్రకటించి చాలుదయ్యెన్న రాజగోపాలాచారి అత్యంతముగా మొకరాజకీయత్వముకాదా యీఎన్నికలలోనికి దిగిరెకు ఆంధ్రులలవరకుప్రకాశంగారిని పొగడినపొగడ్తలు "విప్పులు" ఎన్నికలలో మాత్రమేకాకుండా మంత్రిత్వాధికార నిర్ణయములకూడ తెనుగువారికి చక్కని ప్రాతినిధ్యమున్నరోజున నిజముగా విశ్వసించవచ్చును

* * * *

బెంగుళూరు నుండి ఆ... ...పసదెంటు హెచ్ ఆర్ గురువారెడ్డి ...మైసూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు కె ... ...రెడ్డి మైసూరు వాణిజ్యసంఘముసభ్యుని బెంగుళూరు పురపాలకసంఘాధ్యక్షుడు పాపిరెడ్డి సుబ్బారావు ఛట్టిగర్లు మైసూరురాష్ట్ర శాసనసభ్యులుగా నెన్నుకోబడినని వినుటకానందమగుచున్నది మైసూరులోకూడ ఆంధ్రప్రముఖ క్రమముగ పరిల్లుచున్నది

మద్రాసు పురపాలకసంఘమునకు ...జరిగిన ఎన్నికలలో ...జగన్నాథదాసు పంతులు [అడ్వ...] గారిని తమిళనాటి కాంగ్రెసుసంఘమువారు నియమించిరి జగన్నాథదాసుగారు (బ్రాహ్మణ...పురం) ఆంధ్రులైనను చాలకాలమునుండి రాజగోపాలాచారిగారి నాయకత్వముక్రింద తమిళనాటికాంగ్రెసులోముఖ్యపాత్రగా ఖ్యాతిగాంచుచున్నారు ...గారు ప్రకటనలిచ్చుటకేమిలేకుండెనే గొప్ప దేశసేవ చేయుచున్నారు అనగా రుక్మిణి, లక్ష్మీపతి జగన్నాథదాసుగార్లు తమిళనాటికాంగ్రెసుకు దక్షతగా నెరిరన్న మాట

* * * *

బళ్లారిలో టేకూరి సుబ్రహ్మణ్యం (ఆడ్వకేటు) గారు కర్నాటక రాష్ట్రీయకాంగ్రెసు సంఘోపాధ్యక్షుడునై యున్నారు సుబ్రహ్మణ్యంపంతులువంటి నిరంతర దేశసేవకుని ఆంధ్రరాష్ట్రీయసంఘములో నందమకొనలేకపోతిమి సుబ్రహ్మణ్యంగారికి కర్నాటకములో మంచి పలుకుబడియున్నది

* * * *

కాంగ్రెసు ఎన్నికలయినవి నేను కాంగ్రెసువాదినే నాయకులలో ఏదైనను లోటుగాని, పక్షపాతముగాని యున్నచో దానిని విమర్శించదగును కాని కాంగ్రెసు నిర్ణయములనుమాత్రే ముల్లంఘించవలెను సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు వాదు ...గిద్వాయిగారు భారతకాంగ్రెసు కార్యకారిణీ సంఘమునుగూర్చి తన అభిప్రాయమునిచ్చుచూ ...కేంద్ర ... వాద సంఘముగా ...బోర్పియుండిరి ...కార్యసంఘనాయకులు నిరంకుశులై రాష్ట్రీయాదిచిన్నకాంగ్రెసుసభల యభిప్రాయములను తెలిసికొనుటయుండా వారు కార్యసంఘములలో నిర్ణయములను చేయుచున్నారు. పరే దానివలన నేండి నెన్న ...గారు ...గాయిపటేలు గారు పత్రికలలో ఒకఅభిప్రాయమునిచ్చుచూ దక్షిణాదిలో కాంగ్రెసువిజయమునకు రాజగోపాలాచారిగారు ప్రధానకారణమట (?) ఎందుకనగా ఏమికినాడులో వలుగు ... క్రిస్తవ కాంగ్రెసుఅభ్యర్థులు నెగ్గిరట ఆంధ్రరాష్ట్రములో ఒకప్రధానమంత్రిని ఒక పూర్వపుమంత్రిని శాసనసభాధ్యక్షుని నలుగురు రాజాలనోడించారు కాంగ్రెసువారు ఓడించవేశే ఆసందర్భములో రాష్ట్రీయసంఘాధ్యక్షుడు ప్రకాశంపంతులుగారిని ప్రత్యేకముగ ఎందుకు పొగడియుండలేదు! ఆచారిగారు పటేలుగారు ముఖ్యస్నేహితులుకావచ్చును పెద్దలా ఎ.ఐ.సి.సి.లలో ఇట్టి పక్షపాతవాక్యములు ఆ ప్రణీయములను గెల్చినారు వల్లభాచారిగారు అంధులనియు వారి శిష్యపరంపరలో గుజరాతీయులున్నారనియు వల్లభాయిగారు అతిస్వల్పకాలికా ... నొక చదువుండరనియు పటేలుగారుగ్రహించలేరుకాబోలు!

* * * *

వెనుకవ్రాసినట్లుబి భక్తవత్సలం— రాణిపేట పొదబాటు అతను జనిసువాడి ఎం భక్తవత్సలం నాయుడు యువకుడు— కాంగ్రెసువాది

ము. ఘ. వ. నైజాం స్టేటురైల్వే

శ్రీరామ నవమి ఉత్సవము

భద్రాచలములో

తగ్గింపు రిటరన్ టిక్కెట్లు

8 ఏప్రయల్ 1937 నుండి 19 ఏప్రిల్ 1937 వరకు రెండవ ... మూడవ తరగతి టిక్కెట్లు, ఈ రైల్వేమీద అన్ని ప్యాసింజరుబండ్లలో రెండు ప్రయాణీకులకు ఒకటిన్నర ప్రయాణపు ఛార్జి మాత్రమే వసూలు చేయువిధముగా యివ్వబడును

త్రూబుక్కింగు

ఈ రైల్వేలో పజంక్షనుమీదుగానైనను భద్రాచలంరోడ్డుకు

లోకల్ బుక్కింగు

ఈరైల్వేలో భద్రాచలంరోడునుండి 100 మైళ్లదూరములోయున్న స్టేషన్ వద్ద నుండియైనా

సరా 100 మయిళ్ళగాని అంతకు తక్కువదూరముగాని ప్రయాణములవారు, వారు పోనుచార్జి 101 మయిళ్లకు లెక్కించవలసినదానికన్న తక్కువగాయున్న యెడల 101 మయిళ్ల చార్జియిచ్చి టిక్కెట్లు తీసికొనవచ్చును

3 వతరగతిలో 101 మ. ఒక్కనికు తగ్గింపుచార్జి రు 2—12—0

ఈ రిటర్న్ టిక్కెట్లు 30 ఏప్రయల్ 1937 అర్ధరాత్రిలోపల ప్రయాణములు ముగించుటకు మాత్రమే ఉపయోగించును ఈరిటర్న్ టిక్కెట్లు యితరరైల్వేమీది కొన్ని స్టేషన్లనుండి బెజవాడమీదుగా సంయుక్తప్రయాణముకు, ఒకటిన్నర ప్రయాణపుచార్జితోనె టిక్కెట్లు యివ్వబడును

[illegible] తరువాయి

"క్రైస్తవులలోగల చిల్లరభేదములకు చెందినవారలందరును ఏకాభిప్రాయులు కానిమాట నిజమే," అని అపాదిరీ అనెను.

"మరి ఇక మీరడుగుచున్నది వాస్తవముగ లేని సంగతినిగూర్చియగును. క్రైస్తవమతమును, ఇస్లాంమతమును ఏకేశ్వరసిద్ధాంతమందు విశ్వాసము గలవికదా, అవికలిసియున్నవా యని నేను ప్రశ్నించుచున్నాను. ఈరెండును కలియనివో, మీరుచెప్పినపద్ధతి ప్రకారము క్రైస్తవులును హిందువులును కలియుటకును అంతకంటె తక్కువ. దీనికి వారితో చినమార్గమొకటి గలదు. నేనసలు హిందువులు అనేకేశ్వరసిద్ధాంతమును నమ్మువారనియే ఒప్పుకొనను. వారలువిగ్రహారాధకులనియు నేనొప్పుకొనను. దేవతలు చాలమంది గలరని హిందువులనుమాట నిజమే. కాని దేవాధిదేవుడొక్కడే యనికూడ వారందురు. కాబట్టి హిందువులు అనేకేశ్వరులుగలరని నమ్ముదురని చెప్పవీలులేదు. అనేకలోకములున్నవని వారు విశ్వసింతురు, నిజమే. మనుష్యులునివసించులోకమొకటియు, పశువులునివసించు లోకమొకటియు ఉన్నట్లే, ఈజంతువులకంటె శ్రేష్ఠులైన దేవతలుండు లోకమొకటిగలదు. ఆదేవతలను మనము చూడజాలకపోయినను ఆదేవతలున్నారనియే చెప్పవలెను. వచ్చినలోపమంతయు "దేవ" శబ్దమునకును "దేవతా" శబ్దమునకును ఆంగ్లభాషలో "గాడ్" [God] అను పదముకంటె శ్రేష్ఠమైనపదము దొరకలేదు. కాని ఆంగ్లభాషలో "గాడు" అన దేవాధిదేవుడు (God of gods) కాబట్టి నానాదేవతలను చెప్పుటకు ఉపయోగించబడిన "గాడ్" అనుపదమువల్ల ఈగందరగోళమంతయు ఏర్పడినది. నేను సంపూర్ణముగ హిందువుననియే నానమ్మకము. కాని నేను అనేకేశ్వరసిద్ధాంతమును విశ్వసించను. నాచిన్నతనములోగూడ నాకట్టివిశ్వాసము లేకుండెను. నాకెపుడునుగూడ అట్టిబోధ చేయలేదు.

* * * *

విగ్రహారాధన

""విగ్రహారాధన ఏదో ఒకవిధముగ చేయనిది జరుగదు. ముసల్మానుడు దేవాలయమని చెప్పబడుమసీదును సంరక్షించుటకై ప్రాణత్యాగము నేల చేయవలెను? క్రైస్తవుడు చర్చికేలపోవును? ప్రమాణము చేయవలసివచ్చినప్పుడు అతడు బైబిలుతో ప్రమాణమేల చేయును? నాకు అందేమియు ఆక్షేపణలేదు. మసీదులను, సమాధులను కట్టించుటకు బ్రహ్మాండమగు ధనమునుఇచ్చుట విగ్రహారాధనకాకున్న మరి ఏమి? రోమన్ కాథలిక్కులు మేరీకన్య ఎదుటను, సన్యాసుల ఎదుటను—ఉత్తమకల్పితములగు రాతిబొమ్మలే లేక కాన్వాసుమీదనో గాజుపైననో చిత్రింపబడినపటములో—మోకరించి ప్రణామము చేయునపుడు ఏమి చేయుచున్నారు?"

అందుకు ఆ క్యాథలిక్ పాదిరి ఇట్లనెను: "నేను నాతల్లిఫోటో నుంచుకొని, ఆమెయందుగల గౌరవముచే ఆఫోటోను ముద్దాడుదును. కాని నేనాఫోటోను పూజించను, సన్యాసులను పూజించను. నేను భగవంతునిపూజించునపుడు, అతడు సృష్టికర్తయనియు, సకలమానవులకంటె గొప్పవాడనియు అంగీకరింతును."

"అప్పటికిని, మనము పూజించునది రాయి గాక. రాతివిగ్రహములలో లేక లోహవిగ్రహములలో—ఆవిగ్రహము లెంత మొరటువైననేమి?—గల భగవంతుని మనము పూజించుచున్నాము."

"గ్రామజనులు రాళ్లనే భగవంతుడని పూజింతురుగా?"

"అట్లెంతమాత్రములేదు. వారలు భగవంతునికంటె తక్కువైన దేనినిగాని పూజించరు. మేరికన్య ఎదుట మోకరించి ఆమెదయకోరునపుడు, మీరు చేయునదేమి? మీరు ఆమెద్వారా భగవంతునితో సంబంధముపొందుటకు యత్నించుచున్నారు. అట్లే హిందువులును రాతివిగ్రహములతో భగవంతునితో సంబంధముపొందజూచుచున్నారు. మేరికన్యదయను మీరుకోరుటయెందుకో నేనెరుగుదును. ముసల్మానులు మసీదు ప్రవేశించునపుడు భక్తిప్రేరపరవశులగుటవేల? ప్రపంచమంతయు ఏలమసీదు కాదు? మనపైనగల ఆకాశవితానమేమి? అదిమసీదుకంటె ఏమాత్రమైనను తక్కువదా? అయినను ముసల్మానుల భావము అను నేనెఱుగుదును, వారితో నాకుసానుభూతిగలదు. వారలుభగవంతుని చేరువిధమది. అట్లేవంతునే హిందువులు తమ మతో చినమార్గమున చేరుచున్నారు. ఇంతకు మనము భగవంతునిజేరుమార్గములు భిన్నములు కావచ్చును. దానిచే భగవంతులు భిన్నులు కారు."

"కాని క్యాథలిక్కులు భగవంతుడు తమకు సరియైనమార్గమును జూపినట్లు నమ్మెదరు."

"మీరు భగవంతునిఇచ్చు బైబిలుఅనుడు పుస్తకమందేయున్నట్లును ఇతరములయందు లేనట్లును ఏలనమ్మవలెను?"

"జీసస్ తానుభగవంతుని సందేశమును అద్భుత మార్గమున పరిగ్రహించినట్లు రుజువు చేసెను."

"మహమ్మదు కూడ అదేమాట యనెను. క్రైస్తవులు చెప్పినది నమ్మినచో, ముసల్మానులు చెప్పునదియు, హిందువులు చెప్పునదియు కూడ నమ్మవలసియుండును."

"అయితే మహమ్మదు తాను అద్భుతములనేమియు చేయజాలనని చెప్పియుండెనుగదా!"

"చెప్పలేదు. అతడు భగవంతుడున్నాడని విచిత్రములచే నిరూపించదలచలేదు. కాని అతడు తనకు భగవంతునినుండి సందేశము వచ్చినట్లు చెప్పెను".

ఎవరుగాని దానినిగూర్చి ఆలోచించినచో, మానవుని మతహాఠ్యము ఎంత సామాన్యమైనది ఎంతఆశ్చర్యజనకమైనదిగ నుండునో చూడుడు? "ఒకమతమందు పిచ్చి అభినివేశముగల ప్రతివాడును తనమతమునే సర్వకాల సర్వదేశములందును అన్నిటిలోను అగ్రస్థానమువహించుదానినిగ చేయవలెనని యత్నించుచుండునని కలకత్తాలో సర్వమత సమావేశములో రవీంద్రనాథ టాగూరు గురుదేవుడు చెప్పియుండెను. "అందుచే, భగవంతుడు తన ప్రేమను ఎవరిరొకనిగాని ఔదార్యముతోనే చూపుననియు, ఆసర్వేశ్వరుడు మానవులకు దర్శనమిచ్చు మార్గము చరిత్రలో ఎచ్చటనో ఒకసందునేనిచోట ఆకస్మికముగ నాగిపోవునది కాదనియు చెప్పినచో, వారలకు కష్టమనిపించును. ఎప్పటికైనను స్వమతాభినివేశపు పిచ్చి ప్రపంచమంతయు మహా ప్రవాహముగ వ్యాపించి, మానవులందరు మునిగినచో, భగవంతుడు తనబిడ్డలను పతితులను గాకుండ సంరక్షించుటకై మరియొక నోవానౌకను (Noah's ark) సృష్టించవలసి యుండును."

—

The best medium for reaching 7 million Andhras of the State. Advertise in Golkonda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

నైజాం రాష్ట్రములోని ఏడులక్షల జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవ్యాపారము సాధనకు గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 18—3—1937 | No. 85

యుద్ధము

వాలెన్షియా, మార్చి ౧౩ —

గాడలాజారాను ముట్టడించుచున్న ఇటలీ సైనికులకు అపజయము కలిగినది ప్రభుత్వవిమానములు వారిని ఘోరముగా దునుమాడినవి ప్రభుత్వసైనికులు విద్రోహులను ముందుకురాని వ్వక అడ్డగించిరి అరగాన్ రోడ్డుపై మూడుమైళ్లు మటిపిగి ఆక్రమించినారు

వాలెన్షియా మార్చి ౧౪ —

జరామా యుద్ధరంగములో విద్రోహసైనికులు ఘోరముగా పోరాడినారు మూడుఆశ్వికదళములు నాశనమైనవి

సిగుంజా, మార్చి ౧౪ —

ఈశాన్యభాగమున వర్షము అధికముగా కురిసినది చుట్టుపట్ల ప్రదేశమంతయు నీటిమయమయి బురదబురదగానున్నది సైనికులు యుద్ధము చేయలేక పోవుచున్నారు విద్రోహులు వాలెన్షియా రోడ్డు ఆక్రమించుటకు ప్రయత్నించుచున్నారట.

మాడ్రిడ్, మార్చి ౧౪ —

నిన్న ఆక్రమించిన తోటములను ప్రభుత్వమువారు ఎట్టి ఒత్తిడిలేక బలపరచుకొనుచున్నారు ఈరోజంతయు శాంతముగాగడచినది

గడలాజారా యుద్ధరంగములో ప్రభుత్వవిమానములు విద్రోహసైనికులతో ఘోరముగా పోరాడినవి టి లేపాలాకొను విద్రోహులు వదలి పలాయనమొనర్చిరని తెలియుచున్నది చాల యుద్ధసామగ్రి ప్రభుత్వమువారికి స్వాధీనమైనది

మాడ్రిడ్ ; మార్చి ౧౫ —

నేడు మాడ్రిడురంగమున రెండుపక్షముల వారు యుద్ధకార్యములు మానుకొని తమసంరక్షింపు ఏర్పాటులను చక్కబరచుకొనుచున్నారు గడలజరరంగమునకూడ వారదునిన ములు తీవ్రయుద్ధము జరిగినపిమ్మట రెండుసేనలు నేడు విశ్రాంతితీసికొనుచున్నవి జరామరంగమునమాత్రము తిరుగబాటుదారుల సంరక్షణ ఏర్పాటులను ధ్వంసముచేయుటకై ప్రభుత్వసైనికులు విమానములనుండి బాంబులను పడవేసిరి ఒవడరంగమున ఉభయసేనలకుతీవ్రముగ యుద్ధము జరుగుచున్నది

బార్సిలోన మార్చి ౧౬ —

విప్లవకారుల విమానములు ౫ నేటిదినము బార్సిలోనానగరపురేవుపై తిరిగి కొన్ని బాంబులు పడవైచెను కొంతప్రాణనష్టముకలిగెను

సాలమాంక మార్చి ౧౬ —

కుడలజారంగమున తమసేనలకు విజయముకలిగినదని తిరుగబాటుదారులు ప్రకటనగావించుచున్నారు కచినవారమున కడలజరరంగమున తిరుగుబాటుదారుల సేనలయందున్న ఇటలీసైనికులలో ౩౦౦౦ మందిపై సైనికులుమరణించిరని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు

లండను మార్చి ౧౭ —

గడలజరరంగమున ౨౫ ప్రభుత్వవిమానములు విప్లవకారులసేలనపై బాంబులనువేసి ౨౦ విమానములువారలసేనలను చెల్లాచెదరగొట్టినవి తిరుగుబాటుదారుల విమానములు ౪ [illegible] ప్రభుత్వమువా[illegible] ప్రకటించుచున్నారు [illegible] ప్రభుత్వవిమా[illegible] చేయ[illegible] వారు

స్పెయినులో యుద్ధము

జాతిసమితికి స్పానిష్ విదేశాంగమంత్రి ఫిర్యాదు

జెనీవా మార్చి ౧౩ —

స్పెయినులో విద్రోహపక్షమున ఇటాలియను సైనికులు పోరాడుచున్నారని స్పానిష్ విదేశమంత్రి డెల్వాయో జాతిసమితికి ఫిర్యాదు చేసెను ప్రస్తుతము జరుగుచున్న యుద్ధములో మూడుమల్లచోకొల్ల సైనికదళము, మరియు కవిట్టోరియా సైనికదళము ఇటలీయసేనానాయకుల నాయకత్వముతో పోరాడుచున్నవట సైనాలుగు దళములేకాక రెండు జర్మనీ, ఇటలీయ సైనికదళములు ౪ మోటారుసైనిక దళములు విద్రోహపక్షమున పోరాడుచున్నవట

జనరల్ మియాజా పైప్రయత్నము

మాడ్రిడులో మియాజా సేనానిని అపహరించుటకు జరిగిన పెద్దకుట్ర బయటపడినది సామ్యవాదులలోను సిండికలిస్టులలోను చీలికలు కల్పించవలెననికూడ కుట్రజరిగినదట కొంతమంది పోలీసు వారినికూడ కలిపి ౩౦ మందిని అరెస్టుచేసినారు,

స్పెయిన్ దేశపు ప్రధానసైన్యాధికారి ఇస్లిడో గోమెజుగారు సివిలియుద్ధము ముగియునరికి ౧౦ లక్షలమంది స్పెయిను ప్రజలు మరణింపగలరని తలచుచున్నారు

అంతర్జాతీయ స్థాయిసంఘము

లండను మార్చి ౧౬

నేటిదినము అంతర్జాతీయ స్థాయిసంఘమున రష్యాప్రతినిధికిని ఇటలీజర్మని ప్రతినిధులకును తీవ్రమగు భిన్నాభిప్రాయము లేర్పడినవి స్పెయినుబ్యాంకివారి బంగారపునిలవ విదేశములందు దాచియుంచబడిన దనియు, స్పెయినులో యుద్ధము కొనసాగించుటకై ఈబంగారము స్పెయినుప్రభుత్వమువారికి చేరకుండునట్లు తగుకట్టుదిట్టములను గావింపవలయుననియు ఇటలీ జర్మని ప్రభుత్వములొక సూచనగావించియుండెను కాని రష్యా ప్రభుత్వమువారీసూచనను ఖండించుచు ఈవిషయమై స్పెయినుప్రభుత్వమువారికిగల హక్కులనులోబగించుటకు స్థాయిసంఘమువారికి అధికారము లేదనిరి. ఇది మిగులముఖ్యమగు విషయమనియు ఈవిషయమై నిర్ణయముకానిదే ఇతరవిషయములగురించి చర్చసలుపవీలు లేదనియు జర్మనిఇటలీ ప్రతినిధులు నేడుఆక్షేపణాయము తెలిపిరి ఈవిషయమున ప్రతిష్టంభనమేర్పడినది

నిర్బంధ సైనిక సేవ

వలెన్షియా మార్చి ౧౬ —

౨౧ సంవత్సరములవయస్సు వచ్చినవారందరు నిర్బంధముగ సైన్యమందు చేరవలయునని స్పెయినుప్రభుత్వమువారు ప్రకటించినయుత్తరువు [illegible] టికి ౨౫ మంది సేన [illegible] చేయుటకై [illegible] త్సాహముతో సైనికశాఖ కార్యాలయములదగ్గర [illegible]

అమెరికా ప్రజలకు స్పెయిను రాయబారి విన్నపము

వాషింగుటను— మార్చి ౧౬ —

వాషింగుటను నగరమందలి స్పెయినురాయబారి అమెరికామంత్రి కార్డెలుహాల్ గారికీ క్రిందివిన్నపమునుపంపిరి —ఇటలీసేనలు స్పెయినులో విప్లవకారుల సేనలతోకలసి యుద్ధముచేయుచున్నవి ఇటలీసేనలు స్పెయినుపై దండెత్తివచ్చినవనియే చెప్పవచ్చును

స్పెయిను ప్రభుత్వమునకు బ్రిటను ఫ్రాన్సుల సహాయము

లండను మార్చి ౧౨

స్పెయినుయుద్ధమునందు బ్రిటనుఫ్రాన్సుప్రభుత్వములసహాయము పొందుటకై స్పెయిను ప్రభుత్వమువారు కొన్నిసూచనలుగావించిరని విప్లవకారులొక ప్రకటనగావించిరి స్పెయిను వారిమొరాకోలో కొన్నిహక్కులను బ్రిటను ఫ్రాన్సుప్రభుత్వములకిచ్చివేయ స్పెయినుప్రభుత్వమువారు సిద్ధముగనున్నారనియు, బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములు స్పెయినుప్రభుత్వమునకు యుద్ధమునందు అన్నివిధముల సహాయపడవలయుననియు స్పెయినువిదేశాంగమంత్రి డెలవాయోగారు ఫిబ్రవరి ౯ వ తేదీన జెనీవాలో బ్రిటనుఫ్రాన్సు విదేశాంగమంత్రులగు ఈడెను డెల్బాసుగార్లను సందేశముల నందజేసిరట

స్పెయిను ప్రభుత్వమువారు ఇట్టిసూచనగావించినవిషయము నిజమనియు ఇంతవరకు రెండుప్రభుత్వములు ఎట్టిప్రత్యుత్తరము పంపలేదనియు రాయిటరు రాతిగ తెలియుచున్నది ఈషరతులను అంగీకరించుట ఒడంబడికలకు విరుద్ధముగుకార్యమగుటచే బ్రిటను ఫ్రాన్సుప్రభుత్వములు ఈసూచనలను అంగీకరింపవని తెలియుచున్నది

హాలండు ప్రభుత్వమువారి ఆగ్రహము

హేగు మార్చి ౧౨ —

జెనరలు ఫ్రాంకోగారు మెడిటరేనియను సముద్రమున హాలండు నావలను అడ్డగించి సోదాచేయుచున్నారు కొన్నిసమయములందుఈ నావలయందున్న సరకులను స్వాధీనపరచుకొనుచున్నారు హాలండుప్రభుత్వమువారు అభిప్రాయపడుచు ఇట్టివి మరల జరుగకుండునట్లు పరీక్షించుటకు మెడిటరేనియను సముద్రప్రాంతమునకు కొన్ని యుద్ధనావలను పంప తీర్మానించుకొనిరి జావాయుద్ధనావ మెడిటరేనియను ప్రాంతమునకు పంపబడెను రేపటిదినము ఒకసబ్‌మెరైను పంపబడునట

విప్లవకారులకు జర్మనీసహాయము

లరడన్ మార్చి ౧౬ —

రెండు జర్మని నావలు అంట్వర్పు రేవులో అయుధసామగ్రితో నింపబడియున్నవనియు త్వరలో తిరుగుబాటుదా[illegible] [illegible] ప్రయాణమగుననియు స్పెయినుప్రభుత్వమువారు బ్రిటను విదేశాంగకార్యాలయమునకు తెలియ జేసిరి

సుప్రసిద్ధ ఆంధ్రులకు ఆంధ్రవిద్యాపీఠ బిరుదములు

విశాఖపట్టణము, మార్చి ౧౩ —

ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రత్యేకపట్టప్రదానోత్సవము విశాఖపట్టణమునకు ౧౩ తేదీనజరిగెను. క్రొత్తప్రోఛాన్సెలరు జయపురమహారాజు [డి లిట్] గా పద్యత్యక్షతవహించిరి తత్సందర్భమున ఈదిగువ పేర్కొనబడినవారికి "డి లిట్" గౌరవబిరుదము లీయబడెను —

గౌ॥ రాజా సర్ రావు శ్వేతాచలపతి రామకృష్ణరంగరావు కె సి ఐ ఇ [స్వయముగరాలేదు]

గౌ॥ డా॥ సర్ సి వి రెడ్డి [కె.టి]

సి ఆర్ రెడ్డిగారు (ప్యాంటట్)

గౌ॥ ఈ రాఘవేంద్రరావుగారు [సంయుక్తరాష్ట్రములు]

కళాప్రపూర్ణ బిరుదములు [కే. పి.]

ఈక్రింద తెలుపబడినవారికి కళాప్రపూర్ణ గౌరవబిరుదము లొసగబడెను —

౧ మహామహోపాధ్యాయ కపిస్థలదేశికాచార్లుగారు (స్వయముగరాలేదు)

౨ మహామహోపాధ్యాయ తాతాసుబ్బరాయశాస్త్రిగారు

౩ మహామహోపాధ్యాయ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు

౪ జనమంచి శేషాద్రిశర్మగారు.

రషియా బంగారపు నిలువ

రషియా బంగారపు నిలువ ఒక్క అమెరికాతప్ప ప్రపంచమునందలి ఇతర రాజ్యముల బంగారపునిలవకన్న అధికముగనున్నదని రషియా అధికారులు ఒకప్రకటన గావించిరి

వివరములుప్రకటింపబడలేదుగాని ౧౪౦౦౦ లక్షలపౌనుల విలువగలబంగారపునిలువ రషియాకున్నదని అంచనావేయబడుచున్నది.

ఫ్రాన్సు సంరక్షణకు ఋణము వెంటనే దొరకుట

ఫ్రాన్సుసంరక్షణకు ఖర్చులకుగాను ప్రభుత్వమువారు విక్రయమునకు తెచ్చిన ౫౦౦౦౦ లక్షల ఫ్రాంకుల ఋణపత్రములన్నియు ౩౦ నిముసములలో విక్రయమైనవని తెలియుచున్నది కాని ఈవిషయమై అర్థశాఖవారు పూర్తివివరములను ప్రకటింపలేదు మంగళవారము లేక గురువారము నాటికి ౨౫౦౦౦ లక్షలఫ్రాంకుల ఋణపత్రములు విక్రయమునకై మార్కెటునందుంచబడునని తెలియుచున్నది

గోలకొండ కథలసంచిక

చందాదారులకు వెల రు ౧

ఇతరులకు ౧ —౮

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy